RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 13 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం 8 అక్టోబర్ 2024

# స్వర్ణాంధ్ర సాకారానికి సహకరించండి

- ప్రధాని మోడీతో
- చంద్రబాబు భేటీ
- పోలవరం రివైజ్డ్
- ఎస్టిమేట్స్‌పై చర్చ
- రాష్ట్రంలో పరిణామాలు
- ప్రధానికి వివరణ
- పలు అభివృద్ధి
- కార్యక్రమాలపై వినతి



న్యూఢిల్లీ,అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి :ప్రధాని మోదీతో చర్చలు ఫలవంతంగా జరిగాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మోదీతో భేటీ అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. పోలవరం సవరించిన వ్యయ అంచనాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రధానికి వివరించా. రాష్ట్రం ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనే విషయాల్లో కేంద్ర మద్దతు ఉంది. అమరావతికి ప్రధాని మద్దతును అభినందిస్తున్నా' అని ఎక్స్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తిరుమల లడ్డూ ప్రసాదాన్ని ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అందజేశారు.**మిగతాది 2లో...**

# కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు అవాస్తవం

**. ప్రభుత్వం స్పష్టత**




అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు అంశంపై మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. సామాజిక మాధ్యమాల్లో రెండు రోజులుగా కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేయడంతో పాటూ రెండు, మూడు జిల్లాలను రద్దు చేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది.. కొత్త జిల్లాల ఏర్పాటు, ఉన్న జిల్లాల రద్దు అంశంపై స్పష్టతనిచ్చింది. ఈ మేరకు ఫ్యాక్ట్ చెక్ టీమ్ ట్వీట్ చేసింది.రాష్ట్రంలో 26 జిల్లాలు కాస్త 30 జిల్లాలుగా ఏర్పాటు కాబోతున్నాయని.. కొన్ని మార్పులు, చేర్పులు జరగబోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ డాక్యుమెంట్ వైరల్ అవుతోంది. కొత్తగా మరికొన్ని జిల్లాలను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రస్తుతం ఉన్న జిల్లాల్లో కూడా మార్పులు చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకటి, రెండు జిల్లాలను రద్దు చేయబోతున్నట్లు జోరుగా ఊహాగానాలు మొదలయ్యాయి.నూతన జిల్లాల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న జిల్లాలను రద్దు చేస్తారనే ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. సామాన్యుడు ఇచ్చిన సలహాను ప్రభుత్వ నిర్ణయంగా ప్రకటిస్తూ, సమాజంలో అశాంతి రేపడానికి కొంత మంది అల్లరి మూకలు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, అనకాపల్లి జిల్లా రద్దు చేస్తున్నారు అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిపింది.

## అభియోగాలపై వివరణ ఇవ్వండి...



సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ను ఆదేశించిన ప్రభుత్వం
సోషల్ మీడియాలో రఘురామపై సునీల్ కుమార్ వ్యాఖ్యలు
నగరంపాలెం పీఎస్ లో రఘురామ ఫిర్యాదు
15 రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ సునీల్ కుమార్ కు ఉత్తర్వులు

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



మంగళగిరి,అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి : పర్యావరణాన్ని పరిరక్షించి, జీవవైవిధ్యాన్ని కాపాడినప్పుడే 'వసుధైక కుటుంబం' అనే పేరు సార్థకమవుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సభకు ఆయన హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన జంతువుల బొమ్మలను ఆసక్తిగా తిలకించారు. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం రూపొందించిన మెరైన్ ఫానా యాప్‌ను పవన్ ప్రారంభించారు. కింగ్ కోబ్రాల సంరక్షణ బ్రోచర్‌ని ఆయన ఆవిష్కరించారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజయం సాధించిన వారికి పవన్ బహుమతులు ప్రదానం చేశారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే ప్రజలంతా ఎ÷–లాస్టిక్‌ని నిర్మూలించాలన్నారు. అది ఇంటి నుంచే ప్రారంభం కావాలని పవన్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తాం : మంత్రి లోకేశ్



అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి :యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఎటువంటి ఆదాయం లేని ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉందని బ్రాహ్మణులు పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తెచ్చారని, వారికి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప నైవేద్య సాయం తాజాగా రూ.10 వేలకు పెంచడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. దాంతో రాష్ట్రంలోని 5,400 చిన్న ఆలయాల్లో ఎటువంటి ఆటంకం లేకుండా భగవంతుడి సేవకు ఆస్కారం ఏర్పడిందని తెలిపారు. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం తమదని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించండి

**ఆంధ్రలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు సహకరించండి: హెూం మంత్రి అనిత**

న్యూఢిల్లీ, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు సహకరించాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర హెూం మంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.ఇందుకోసం రాష్ట్రానికి 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాలని కోరారు. ప్రత్యేక పోలీసు అధికారుల గౌరవ వేతనానికి సంబంధించి కేంద్రం ఇవ్వాల్సిన రూ.25.69 కోట్లను రీయింబర్స్ చేయాలని అభ్యర్థించారు. సోమవారమిక్కడ విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర హెూం శాఖ వామపక్ష తీవ్రవాదంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమావేశ వివరాలను ఆ తర్వాత ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. 'విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి వద్ద గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు 526 ఎకరాలను గుర్తించాం. ఆ ప్రాజెక్టుకు క్లియరెన్స్‌పైనా చర్చించాం' అని వివరించారు.



# ఇదేం ఇసుక పాలసీ?

**: ఎమ్మెల్సీ బొత్స**

**కూటమి ప్రభుత్వం ఇసుక విధానంపై బొత్స విమర్శలు**

**ఇసుక పాలసీలో స్పష్టత లేదని వ్యాఖ్యలు**

**కూటమి పార్టీ నేతలు యథేచ్ఛగా ఇసుక దోచుకుంటున్నారని ఆరోపణ**




అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి : కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక విధానంలో స్పష్టత లేదంటూ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పెదవి విరిచారు. ఇసుక పాలసీలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. నాలుగు నెలలవుతున్నా, ఇసుకపై సరైన విధానమంటూ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓవైపు ఉచిత ఇసుక అని ప్రచారం చేసుకుంటూనే, మరోవైపు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి పార్టీల నేతలు మాత్రం ఇసుకను యథేచ్ఛగా దోచుకుంటున్నారని బొత్స ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 117 రోజులు గడుస్తున్నా, భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేవని, ఇసుకపై ఆధారపడిన వారంతా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అకాల వర్షాలతో అన్నదాత విలవిల






**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 7:**
అకాల వర్షాలతో అన్నదాత విలవిలలాడుతున్నారు. మండలంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం, సుడిగాలుల కారణంగా మొక్కజొన్న తో పాటు వరి పంటలు దెబ్బతిన్నాయి. కోతకోసి ఆరబోసిన మొక్కజొన్న తడిసిపోవడంతో పాటు వెన్ను విడిచిన వరి పొలాలు నేల వాలడంతో అన్నదాత విలవిలాడుతున్నారు. వెన్ను విడిచి పాలు పోసే సమయంలో వరి పంట అకాల వర్షాలు గాలుల వల్ల నేల వాడడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని మండలంలోని బొల్లవరం గ్రామ రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని కోరుతున్నారు.

## మహానందీశ్వర స్వామికి లక్ష రూపాయలు విరాళం

### -రావుస్ విద్య సంస్థ అధినేత ఎం.వి , అప్పారావు.



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 07:
మహానందీశ్వర స్వామి దేవస్థానం కు అభివృద్ధి పనులు కార్యక్రమం చేపట్టడానికి సోమవారం రోజు నంద్యాలకు చెందిన రావుస్ కాలేజ్ అధినేత ఎం ,వి , అప్పారావు , ఆలయ పరిచారకులు పుల్లూరు, జనార్దన్ శర్మ చేతుల మీదుగా లక్ష రూపాయలు విరాళంగా ఆలయ ఏ,ఈఓ ,వై ,మధు కు ఇవ్వడం జరిగింది. మహానంది దేవస్థానం అభివృద్ధికి దాతలు విరాళంగా లక్ష రూపాయలు అందజేశారు. దాతను ఏ,ఈఓ,వై ,మధుఅభినందించి,స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# అభియోగాలపై వివరణ ఇవ్వండి...

### సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ను ఆదేశించిన ప్రభుత్వం



అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి :
టీడీపీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వ్యవహారంలో మాజీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ పై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. నగరంపాలెం పీఎస్ లో దాఖలైన ఫిర్యాదుకు సంబంధించిన అభియోగాలపై 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని జీఏడీ రాజకీయ కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెం.1695 తీసుకువచ్చింది. అభియోగాలపై వివరణ ఇచ్చే క్రమంలో, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు తీసుకువచ్చే ప్రయత్నం చేసినా పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. సునీల్ కుమార్ తన వివరణను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# స్వర్ణాంధ్ర సాకారానికి సహకరించండి

**(మొదటి పేజీ తరువాయి)**
రెండ్రోజుల పర్యటనలో భాగంగా దేశ రాజధానిలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకుని ప్రధానితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. పోలవరం మొదట విడత నిధులు, రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు ద్వారా అందించే రూ.15వేల కోట్లపైనా ఇరువురు చర్చించారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపన అంశాలనూ ప్రధాని దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు.అనంతరం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు. భేటీ తర్వాత చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 'ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో రైల్వే శాఖ రూ.73,743 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఏపీలో



హౌరా-చెన్నై మధ్య 4 లైన్, 73 స్టేషన్ల ఆధునికీకరణ జరుగుతుంది. మరిన్ని లోకల్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుంది.డిసెంబరు నాటికి విశాఖ కొత్త రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. విశాఖ రైల్వే జోన్ హామీ నెరవేర్చిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపాను. ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టికల్, కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి భారతీయ రైల్వేతో భాగస్వామ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది' అని చంద్రబాబు 'ఎక్స్'లో వెల్లడించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఏపీ సీఎం సమావేశం అయ్యారు. ఢిల్లీలోని చంద్రబాబు అధికారిక నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రితో ఏపీలో రైల్వే ప్రాజెక్టులు, వైజాగ్ రైల్వే జోన్‌పై కూలంకశంగా చర్చించారు. ప్రధానమంత్రితో ఫలవంతమైన సమావేశం జరిగినట్లు ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు రివైజ్డ్ వ్యయ అంచనాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితిని మోదీకి వివరించినట్లు చెప్పారు. ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి పరిష్కరించడంలో, ఇతర సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. రాజధాని అమరావతికి మోదీ ఇస్తున్న మద్దతును అభినందిస్తూ ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# విశాఖ ఉక్కు కాపాడుకుందాం : డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి :
'32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు, 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పడిన పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్‌లో పనిచేసే ప్రతి ఒక్కరితోపాటు కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.
ఈ పరిశ్రమను కాపాడుకొనేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియచేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆదివారం సాయంత్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాలు, ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు.
విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కాపాడాలని కోరారు. 12,500 మంది ఉద్యోగులు, 14 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, వారికి కొద్ది నెలలుగా అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు.

ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే
%పవన్ కల్యాణ్ స్పందిస్తూ "పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ బతకాలని కోరుకొనేవాడిని. అలాగే సహకార విధానంలో ఉన్నవి నిలబడాలని ఆకాంక్షిస్తాను. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి మాట్లాడాము.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాని కలిసి ఎన్ని త్యాగాలు, పోరాటాలతో ఈ పరిశ్రమ ఏర్పాటైందో తెలిపాము. విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర సభ నిర్వహించి ఉద్యోగ, కార్మిక సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి అఖిల పక్షంతో కేంద్రం దగ్గరకు వెళ్ళి విజ్ఞాపన ఇద్దాము అని చెబితే ఎవరూ ముందుకు రాలేదు.ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే ఇప్పుడు ఇంత ఆందోళన చెందాల్సి ఉండేది కాదు. ప్రస్తుతం మీ ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తాము. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక, ఉద్యోగ సంఘాల తరఫున మీరు చేసే ప్రతిపాదనలు వివరించాలి.
అదేవిధంగా మన వైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి" అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసే వివరాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రయివేటీకరణ కాకుండా ఎలా కాపాడింది వివరించారు.
స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామన్నారా?
ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కల్యాణ్ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతూ 'నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా?' అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు.




### ప్రతిపాదనలివే..

విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఉన్న ముఖ్య ప్రతిపాదనలపై కార్మిక సంఘాల నేతలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్చించారు. ఈ సందర్భంగా 4 ముఖ్య ప్రతిపాదనలను తెలిపారు.

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలి. వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చాలి. లేదా
సెయిల్‌లో విలీనం చేయడం. లేదా
ఎన్ఎండీసీ, నగర్ నార్ స్టీల్స్‌లో విశాక ఉక్కును విలీనం చేయాలి.
నాన్ స్ట్రాటజిక్ ప్లాన్ నుంచి స్ట్రాటజిక్ ప్లాన్ పరిధిలోకి విశాఖ ఉక్కును తీసుకోవాలి.
సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, టీఎన్‌టీయూసీ, డీఎస్‌యూ, యూఎస్ఈ, వీఎంఎస్ యూనియన్, యూత్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ- ప్రతినిధులు, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, భీమిలి పార్టీ ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

# ఎపిలో మద్యం టెండర్లకు స్పందన కరువు

### వ్యాపారులు రింగ్‌గా ఏర్పడ్డారన్న ఆరోపణలు



అమరావతి, అక్టోబర్7 ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీ తీసుకు వచ్చింది. అయితే టెండర్లకు పిలుపునిచ్చినా పెద్దగా స్పందన రావడం లేదు. అధికార పార్టీకి చెందిన వారు రింగ్‌గా ఏర్పడ్డారన్న ప్రచారం సాగుతోంది. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు అంతా జే బ్రాండ్లను దింపి ప్రజల ఆరోగ్యాలను నాశనం చేశారని.. ప్రభుత్వం గుప్పిట్లోనే అన్ని పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వచ్చారు. దానికి తగ్గట్లుగానే టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే మద్యం విధానాన్ని మార్చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకారం కొత్త పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు రెండేళ్ల పాటు కేటాయించేందుకు అప్లికేషన్లు ఆహ్వానించారు. అయితే ఈ దుకాణాల కోసం పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయాలంటే రెండు లక్షల రుపాయలు పెట్టి అప్లికేషన్ కొనాలి. అది నాన్ రిఫండబుల్ .అంటే లాటరీలో మద్యం దుకాణం వచ్చినా రాకపోయినా ఆ మొత్తం ప్రభుత్వానికే చెందుతుంది. తెలంగాణలో ఎన్నికలకు ముందు అక్కడి ప్రభుత్వం ఇలాగే దుకాణాల కోసం అప్లికేషన్లు ఆహ్వానిస్తే రెండు వేల కోట్లకుపైగా వచ్చాయి. ఏపీలోనూ అలాగే వస్తాయని అనుకున్నారు. కానీ చివరి తేదీ సమీపస్తున్నా పెద్దగా స్పందన కనిపించడం లేదు. ఇప్పటి వరకూ అప్లికేషన్ల ఫీజుగా రెండు వందల కోట్ల వరకే వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఏరియాలో మద్యం దుకాణం కోసం మూడు అప్లికేషన్లు వస్తే మూడింటిలోనూ లాటరీ తీసి ఒకరికి ఇస్తారు. ఇక్కడే వ్యాపారులు అతి తెలివి చూపిస్తున్నారని.. అప్లికేషన్లు తమ ఏరియాలో ఎవరు కొనుగోలు చేస్తారో వారికి ముందుగానే ఆఫర్లు ఇస్తున్నారని చెబుతున్నారు. ఓ ముగ్గురు మాత్రం.. తమలో ఎవరికి వచ్చినా సరే ముగ్గురు పార్టనర్లుగా ఉండి మద్యం దుకాణం నడిపించుకోవచ్చన్న ఒప్పంతో రింగ్ అయి ఆ ముగ్గరే దరఖాస్తులు పెడుతున్నారు. ఇతరులు మాత్రం మధ్యలోనే వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ వ్యాపారుల్లో టీడీపీ నేతలు, వారి అనుచరులు ఎక్కువగా ఉన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణం వ్సతే.. భారీగా ఆదాయం వస్తుంది కాబట్టి.. చాలా కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు వాటిని దక్కించుకునేందుకు అధికార దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాలకు అప్లికేషన్లు తక్కువగా వస్తూండటంతో తెర వెనుక ఏం జరిగిందన్నదనిపై ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నారు. అప్లికేషన్ పెట్టుకోవాలని అనుకంటున్న వారిని ఎవరైనా అడ్డుకున్నట్లుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని సంకేతాలు పంపుతున్నారు. అలాగే ఎవరూ రింగ్ కావొద్దని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని నేరుగానే చెబుతున్నారు. అయితే చాలా మంది ఎమ్మెల్యేలు ఈ దందాకు దూరంగా ఉన్నప్పటికీ.. కొంత మంది మాత్రం.. ఇదే అవకాశం అనుకని.. రింగ్ అయ్యేలా వ్యాపారులను సిద్ధం చేస్తున్నరని చెబుతున్నారు. అప్లికేషన్ల గడువు ముగిసేలోగా ప్రభుత్వం అనుకున్న విధంగా స్పందన రాకపోతే గడువు పొడిగించే అవకాశం ఉంది.

# స్మశాన వాటికలకు స్థలాలు అన్వేషించండి

**-200 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సిద్ధం చేయండి. -ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండి.**

**-స్వర్ణాంధ్రప2047 క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజాభిప్రాయాలు సేకరించండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07: జిల్లాలో అన్ని గ్రామాలలో స్మశాన వాటికలకు స్థల సమస్య ఉందని రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్థలాలను అన్వేషించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆర్డీఓలు, తాసిల్దారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా జిల్లా అధికారులు, మండల స్థాయి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్మశాన వాటికల స్థల కేటాయింపుపై 2023 సంవత్సరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినప్పటికీ ప్రతి మండలంలో స్మశాన వాటికల స్థల సమస్య ఉందని మండల తాసిల్దారులు, ఆర్డీఓలు ప్రత్యేక దృష్టితో స్థలాలను అన్వేషించి గ్రామాల వారీగా నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. స్మశాన వాటికల స్థల సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో పుణ్యకార్యంగా భావించి ప్రాధాన్యతాంశంగా స్థలాలను అన్వేషించి గ్రామాల వారిగా నివేదికలు అందజేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న 60 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు కూడా స్థలాలను గుర్తించి కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



ఏపీ సేవా సర్వీసుల కింద 1753 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లాయని జిల్లా అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వారంలో ఒకరోజు కేటాయించుకుని క్లియర్ చేయాలని ఆమె సూచించారు. రెవెన్యూ లో 1208, పోలీస్ శాఖలో 184, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో 90 తదితర శాఖల్లో పెండింగ్లో ఉన్న ఏపీ సేవా సర్వీసులను రెండు రోజులలో క్లియర్ చేయాలని ఆమె ఆదేశించారు. ఏపీ సేవా సర్విస్ ద్వారా 540 సర్విస్ లను ప్రజలకు అందిస్తున్నామని ఆలస్యం చేయకుండా నిర్ణీతకాల పరిమితిలోగా ప్రజలకు సేవలు అందించాలన్నారు.

200 రోజుల కార్యాచరణ ప్రణాళికా లక్ష్యాల సాధనపై దసరా పండుగ తర్వాత ప్రతివారం తాను సమీక్షిస్తానని ఇందుకు సంబంధించి నివేదికలో పొందుపరిచిన విధంగా పురోగతి కనపడాలని అధికారులను సూచించారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ద్వారా 90 కోట్ల రూపాయల పనులకు సంబంధించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని ఈనెల 14 నుండి 21 తేదీలోగా రోడ్లు, డ్రైన్లు, తదితర నిర్మాణ పనులకు సంబంధిత ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పనుల ప్రగతిపై ప్రతి బుధవారం తాను సమీక్షిస్తానన్నారు. ఉపాధి హామీ కింద ప్రభుత్వం కేటాయించిన నిధులను ఫిబ్రవరి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయడంతో పాటు లేబర్ మొబిలైజేషను విపరీతంగా పెంచాలని కలెక్టర్ ఎంపీడీఓలు, డ్వామా అధికారులను ఆదేశించారు.

స్వర్ణాంధ్రఏ2047 దార్శనిక రూపకల్పనకు సంబంధించి రైతులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అన్ని వర్గాల ప్రజల నుండి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా అభిప్రాయాలు సేకరించాలన్నారు. అన్ని జిల్లాలలో లక్ష, లక్షన్నరకు పైగా ఫీడ్బ్యాక్ సేకరించారని మన జిల్లాలలో 60,000 మాత్రమే సేకరించారని ప్రత్యేక ఫోకస్ పెట్టి చేయించాలన్నారు. రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి 97 శాతం మాత్రమే ఈ-పంట నమోదు అయిందని మిగిలిన మూడు శాతం ఈ- పంటను త్వరితగతిన పూర్తి చేసి ఈకేవైసీను ప్రక్రియను ముగింపు చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, సోయాబీన్ పంటనష్ట వివరాలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రోజువారి ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయిలో విచారించి సరైన నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

## పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07:గత ఆగస్టు 30, 31 తేదీలలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలకు నష్టపరిహారం అందించామని సాంకేతిక కారణాలవల్ల పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా నష్టపరిహారం అందని పదిమంది బాధితులకు లక్ష రూపాయల నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అధిక వర్షాల దెబ్బతిన్న పంటలు, గృహాలు, పశు సంపద బాధితుల పరిహారానికి సంబంధించి బ్యాంక్ ఖాతాలో ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో నిధులు జమ కాని 10 మంది బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందని బాధితుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని సంబంధిత మొత్తాలను కలెక్టర్ల అకౌంట్ లలోకి జమ చేసి నష్టపరిహారం అందని బాధితులకు అందజేయాలని ఆదేశించిందన్నారు. ఈ మేరకు అధిక వర్షాలకు దెబ్బతిన్న 331 గృహా బాధితులకు గాను 321 మంది ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని మిగిలిన 10 మంది బాధితులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున లక్ష రూపాయలు నగదు మొత్తాలను పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి

**- ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**-జిల్లా ఎస్పీ. శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఏన్ .యుగంధర్ బాబు పాల్గొన్నారు

## పాలకొమ్మ చెట్టు మున్సిపల్ స్థలాన్ని కాపాడండి.

**-ఏపీ ఎమ్మార్పీఎస్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: నంద్యాల మున్సిపాలిటీ శ్రీనివాస సెంటర్ నుండి నాగులకుంట రోడ్డునందు మున్సిపాలిటీ కి చెందిన స్థలంలో శతాబ్దాల చరిత్ర కలిగిన హైందవులు పవిత్రంగా భావించి పూజించే పాలకొమ్మ చెట్టు ఉన్న సర్వే నెం. 841 స్థలాన్ని కబ్జాదారుడు తప్పుడు సర్వే నెంబరు చూపించి నాడు నరికి వేయబడిన సదరు స్థలం తనదని మున్సిపల్ అధికారుల అండదండలతో అప్రూవల్ తెచ్చుకొని కోట్ల రూపాయలు విలువ చేసే పాల కొమ్మ చెట్టు ఉన్న స్థలాన్ని యదేచ్చగా తెలుగుదేశం నాయకులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. మాదిగలకు జీవనోపాధి ఉన్న పాల కొమ్మ చెట్టు స్థలం కబ్జాకు గురికావడం అన్యాయమని ఈ స్థలాన్ని కాపాడాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రవికిరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన గళం విప్పారు. న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఈ నెల జరుగబోవు మున్సిపల్ సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.

**-గైరాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు.**

**-పిజిఆర్ఎస్ కు 210 విజ్ఞప్తులు.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07: ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ గైరాజరైన వికలాంగుల శాఖ ఏడి, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఎక్సైజ్, గనుల శాఖ అధికారి, స్కిల్ డెవలప్మెంట్ , ఉప రవాణా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు 90 శాతం సమస్యలు రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యలే అధికంగా వస్తున్నాయని వీఆర్వో, ఆర్ఐ, డీటీలు డిజిటల్ కీ ద్వారా వెబ్ ల్యాండ్ లో మారుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో... డి పట్టాలు మంజూరు చేసిన వారి వివరాలను సేకరిస్తున్నామని పేర్లు మార్చాడానికి మీరెవరని కలెక్టర్ ప్రశ్నిస్తూ... టైటిల్ డిక్లేర్ అయితే ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. పొరంబోకు రస్తా స్థలాలపై డి పట్టా ఇచ్చిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒత్తిడిలకు లోనై నిబంధనలను అతిక్రమిస్తే వృత్తికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె హెచ్చరించారు. ఇటీవల జరిగిన భూ బదలాయింపులో నిబంధనలు అతిక్రమించిన అధికారికి మూడు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేశామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ రికార్డుల మేరకు నిజమైన కక్షిదారులకు చేయాల్సిన పనులపై శ్రద్ధ పెట్టి పనులు చేయాలని ఆమె సూచించారు. చేయలేని వారికి మాత్రం సరైన కారణాలు చూపి ఎండార్స్ ఇవ్వాలన్నారు. రెవెన్యూలో చట్ట వ్యతిరేకంగా పనులు చేసి బదిలీ అయినా రిటైర్డ్ అయిన సంబంధిత అధికారులను వెంటాడుతూ క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

1) గోస్పాడు మండలం బీసీ కాలనీకి చెందిన పెద్ద సుబ్బయ్య తనకు కాలు విరిగిందని ఒంటి కాలితో పనులు చేసుకోలేకపోతున్నానని ప్రభుత్వం తరుపున మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ తో పాటు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు మరియు కొత్త సిద్దేశ్వరం గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలు తమకు ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) శిరివెళ్ళ మండలం గోవింద పల్లె లో నూతన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల (బాలురు)ను త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 210 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## మదీనా ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో నూతన టైల్స్ షోరూమ్ ప్రారంభం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ,ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని పీఎం జ్యువెలర్స్ ఎదురుగా మదీనా ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో టైల్స్ అండ్ సానిటరీ వేర్ షాపును నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , ఏపీ మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ ,తులసి రెడ్డి మాట్లాడుతూ మదీనా ఎంటర్ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో సోమన్ టైల్స్ డీలర్ షిప్ ను తీసుకోవడం జరిగిందని, అభివృద్ధి చెందుతున్న నంద్యాల లాంటి ప్రాంతంలో షోరూంలు రావడం అభినందనీయమన్నారు. హైదరాబాద్, బెంగళూరు లాంటి చోట్ల ఉండే గ్రానైట్స్ తెచ్చుకోవాలంటే రవాణా చార్జీల భారం పడుతుందని, ఇక్కడే డీలర్ షిప్ ఉండడం వల్ల నాణ్యతతో కూడిన టైల్స్ ను తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయన్నారు. నంద్యాల నంద్యాల ప్రాంతంలో కూడా అధిక నిర్మాణాలు చేపడుతున్నారని, అటువంటి వారికి ఈ టైల్స్ అందుబాటులో రావడం సంతోషకరమన్నారు.

మదీనా ఎంటర్ప్రైజెస్ యజమానులు షేక్ హనీఫ్, జబీవుల్లా, రఫీలు మాట్లాడుతూ సోమన్ కంపెనీ ఆధ్వర్యంలో అన్ని రకాల టైల్స్ అన్ని సైజుల్లో అందుబాటులో ఉంచామని, స్లిప్ షీల్డ్, విసి షీల్డ్, టెంప్ షీల్డ్, ఫుల్ బాడీతో పాటు అన్ని రకాల టైల్స్, శానిటరీ ఐటమ్స్ తమ వద్ద అందుబాటులో ఉంటాయని, సరసమైన ధరలకే నాణ్యతతో కూడుకున్న టైల్స్ ను అందుబాటులో ఉంచామని, ప్రజలు తమ షోరూమ్ ను సందర్శించి ఆదరించాలని కోరారు. సోమన్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోనే నంద్యాల జిల్లా కేంద్రంలో కంపెనీ షోరూమ్ ప్రారంభించడం జరిగిందని, గతంలో హైదరాబాద్, బెంగళూరు లాంటి మహా నగరాలకు వెళ్లి ఇటువంటి టైల్స్ పొందే వారని, ప్రస్తుతం నంద్యాలలోనే వీటిని అందుబాటులోకి తెచ్చామన్నారు. సోమన్ కంపెనీ ఇండియాలోనే టాప్ 2లో ఉందని, 52 సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అని వారు వివరించారు. టైల్స్, సానిటరీవేర్, సిపి ఫిట్టింగ్స్, అన్ని రకాల టైల్స్ ఇక్కడ లభ్యమవుతాయని, వినియోగదారుడికి ఆన్ లైన్లోనే తమ ఇంజనీర్లతో మాట్లాడే సౌలభ్యం ఉందని, నాణ్యతతో పాటు తక్కువ ధరలకే నాణ్యమైన టైల్స్ ఉంటాయని వారు వివరించారు. నంద్యాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ షోరూం ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# రాయితీ పై పప్పు శనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీద నంద్యాల నియోజకవర్గ రైతులకు వ్యవసాయ శాఖ తరపున రాయితీ పై పప్పు శనగల విత్తనాల పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇందుకు గాను నంద్యాల మండలానికి 186 క్వింటాల్ ల జె జీ 11 రకం శనగ విత్తనాలు కేటాయించడం జరిగినది. ఈ విత్తనాలను గుంతనాల, మిట్నాల, పుసులూరు, పులిమద్ది, భీమవరం ఊడు మాల్పురం మరియు మూలసాగరం గ్రామాలకు కేటాయించడం జరిగినది. ఈ విత్తనం యొక్క పూర్తి ధర క్వింటాల్ కి 9400 రూపాయలు కాగా 25 శాతము సబ్సిడీ 2350 రూపాయలు పోను 7050 రూపాయలు రైతు వాటాగా చెల్లించాలి. రైతు వాటాగా ఒక్క 20 కేజీ ల బస్తా కి 1410 రూపాయలు చెల్లించాలి. ఎకరాకి 2 బస్తాలు చొప్పున 5 ఎకరాలకు 10 బస్తాలు వరకు ఒక్కో రైతుకు ఇవ్వడం జరుగుతుంది. విత్తనాలు కావలసిన రైతులు సమీప రైతు సేవా కేంద్రమును సందర్శించి రిజిస్ట్రేషన్లు చేయించుకొని శనగ విత్తనాలు పొందగలరని తెలియజేయజేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వ్యవసాయమే మన రాష్ట్రానికి ముఖ్యమైన జి.డి.పి. వనరు అని రైతు బాగుంటే అందరూ బాగుంటారని రైతులతో మరియు వ్యవసాయ అధికారులతో త్వరలో సమావేశము ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు కాని విత్తనాలు కానీ, వ్యక్తిగత యంత్ర పరికరాలు సబ్సిడీ పై కానీ ఒక నివేదిక తయారు చేసు అతి త్వరలో ముఖ్యమంత్రి తో మాట్లాడి అన్ని మంజూరు చేయించి రైతుల అభివృద్ధి కోసం తోడ్పడుతామని తెలియజేసారు. అలాగే మార్కెట్ యాడ్ షాపుల విషయంలో రెండు నెలలు టైం అయినా కూడా ఇంతవరకు ఖాళీ చేయలేదని మార్కెట్ యార్డ్ అధికారులు షాపులను తీసుకొని వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు ఇచ్చే విధంగా కార్యాలయాలను ఓపెన్ చేయాలని రైతులకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మార్కెట్ యార్డ్ అధికారులకు వ్యవసాయ అధికారులకు సూచించారు.

మార్కుఫెడ్ మెంబెర్ తులసి రెడ్డి గారు మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కానీ యూరియా, డి.ఏ. పి ఎరువులు కానీ కొరత లేవని ఇంకా అవసరమైతే వెంటనే తెప్పుస్తామని తెలియజేసారు. రైతులకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దగ్గరికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కరించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి , చాపిరేవుల భూపాల్ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసి రెడ్డి , తెల్లపురి, యం. కృష్ణాపురం బాలేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెలిగొండా రెడ్డి , ఈశ్వర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి, వై.వి మురళీకృష్ణ , సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ , వ్యవసాయ అధికారులు ప్రసాద రావు , స్వప్నికా , ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది నంద్యాల మరియు గోస్పాడు మండల రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తాం

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని జీవో 117 రద్దుపరిచి ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని అలాగే డిఇఓ పూల్ లో ఉండే భాషా పండితులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని, బోధనానుభవం ఉన్న ప్రధానోపాధ్యాయులతోనే జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఉపాధ్యాయులు తెలియజేసినటువంటి సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించడానికి సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి లోకేష్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని దీని ద్వారా విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. షరీఫ్, సంఘ నేతలు అన్నెం శ్రీనివాసరెడ్డి, ఎమ్ .వి.ప్రసాద్ నీలం వెంకటేశ్వర్లు, మాబు భాష, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి 1,లక్ష 10,వేల చెక్కును అందజేసిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల బృందం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి , డైరెక్టర్ ఎన్.వి. వాసుదేవరెడ్డి మరియు లెక్చరర్స్ , కాలేజీ స్టాఫ్ , కాలేజీ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో 1,10,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 1,10,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..!

**బనగానపల్లి మండల కేంద్రంలో శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న**

**రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**-విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించిన మంత్రి**



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె/నంద్యాల, అక్టోబర్ 07: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీ సీ జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రైతులకు అనుకూల ప్రభుత్వం ఉందని, అన్నదాతలకు అన్ని విధాల అండగా నిలబడే ప్రభుత్వమని మంత్రి చెప్పారు. సోమవారం బనగానపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని రైతులను సూచించారు. అర్హులైన రైతులందరికీ నాణ్యమైన శనగ విత్తనాలను పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు వర్షాలు ఆశాజనకంగా పడుతున్నాయని, నాణ్యమైన విత్తనాలు వాడి రైతులు మంచి రాబడి సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే మరిన్ని విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుధాకర్, కోవెలకుంట్ల ఎంఎవో డి. నిరంజన్ సంజామల ఎంఎవో వై. సుధాకర్ రెడ్డి, బనగానపల్లె ఎంఎవో సి. సుబ్బారెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 07:** నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో గత శనివారం తెల్లవారుజామున కురిసిన అకాల భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, తడిచిపోయిన మొక్కజొన్న ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం నంద్యాల కలెక్టర్ జి. రాజకుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి %ణతీ%. కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ..నందికొట్కూరు నియోజకవర్గం లో శనివారం నాడు తెల్లవారుజామున కురిసినటువంటి అకాల భారీ వర్షం వల్ల మొక్కజొన్న పంట వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామానికి చెందిన రైతులు దాదాపు 300 ఎకరాల ఆరబెట్టిన మొక్కజొన్న దాన్యం నీటిలో తడిచిపోయి, కొట్టుకపోవడం జరిగిందని,అదేవిధంగా జూపాడు బంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, పగిడ్యాల, నందికొట్కూరు మండలాలలో రైతులు నష్టపోవడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు యాభై రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, వర్షంలో తడిచినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా కోరామని డా. కాకరవాడ చిన్న వెంకటస్వామి చెప్పారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి, ఈశ్వరయ్య, రఘునాథ్ రెడ్డి, శీలం నాగరాజు, భగవాన్ చౌదరి, జి. నాగిరెడ్డి, గుర్రప్ప, భాస్కర్, శివకుమార్, శేఖర్ తదితర బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

# జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి.

**-క్వింటల్ కు 3000రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి.**

**-మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న రైతుల నుండి కొనుగోలు చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన సీపీఐ, ఎపి రైతు సంఘమునాయకులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07: నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, క్వింటల్ కు 3000రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న రైతుల నుండి కొనుగోలు చేయాలని సీపీఐ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కే. రాధాకృష్ణ, నాగరాముడు, భాస్కర్, మోటారాముడు, సిపిఐ సీనియర్ నాయకుల సంజీవులు. జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు.వై. భార్గవ్,బాలకృష్ణ హరినాథ్, జి. రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లానాయకులు నరసింహులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మొక్కజొన్నకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని, అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మధ్య దళారిలను అరికట్టి మార్కఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, వెలుగోడు మండలంలో మొక్కజొన్న పంటకు కాపలాగా ఉన్నయువ రైతు శివగంగాధర్ రావు కుటుంబానికి 50 లక్షల రూపాయలిచ్చి ఆదుకోవాలని కోరుతూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి దాదాపు వందల మంది రైతులతో కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్విస్తున్న కలెక్టర్ చాంబర్ వద్దకు చొచ్చుకుపోయి డిమాండ్స్ కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ రాజకుమారీ గనియాకు ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న అధ్యక్షతన నిర్వహించగా.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ..

నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతులు 20 వేల హెక్టార్లలో మొక్క జొన్న పంట వేయడం జరిగిందని, సిపిఐ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులు నుండి జిల్లాలో మొక్కజొన్న పండించిన ప్రాంతాలను పరిశీలించి రైతులతో చర్చించడం జరిగిందని, కానీ మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల అధిక శాతం మొక్కజొన్న పంట చేతికి రాక రైతులు ఇబ్బందులకు గురైనారని, వాటితో పాటు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో మధ్య దళారులు రైతులను మోసిగించే పద్ధతిలో క్వింటాలు 2300 కొంటున్నారని, వేసిన పంటకు తగిన



గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు రైతుల బాధలు తెలిపేందుకు ప్రజా వేదికలో విన్నవించగా జిల్లా అధికారులను పంపినామని చెప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. మార్క్ ఫెడ్ అధికారులు మధ్య దళారులను నమ్మకుండా రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ నాయకులు భూమని శ్రీనివాసులు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు, మహిళా సంఘం నాయకురాళ్లు లక్ష్మీదేవి, రజిత,సుశీలమ్మ. ముర్తుజాబి, మున్ని, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్, రవి ఉదయ్. జిల్లా నలుమూలల నుండిమొక్కజొన్న రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని కలెక్టర్ కు వినతి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:** నంద్యాల జిల్లాలోని వాలంటీర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని వారి సమస్యలు పరిష్కరించాలంటూ, రాష్ట్ర వాలంటీర్ యూనియన్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.హరికృష్ణ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వాలంటీర్ల వారి సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర అధ్యక్షులు హుమయున్ భాష ఆదేశాల మేరకు బలవంతంగా రాజీనామా చేయించిన వాలంటీర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని, వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్న బకాయిలు వేతనాలు చెల్లించాలన్నారు. రూ.10 వేలు వేతనం చెల్లించి,ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, నంద్యాల జిల్లాలోని వాలంటీర్లు అందరూ శాంతియుతంగా నిరసనగా వెళ్లి, కలెక్టర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని వాలంటీర్లు పాల్గొన్నారు.